ప్రజలకు నష్టం లేకుండా చర్యలు


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న స్థానికులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: వాజుపేయినగర్ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రజలకు నష్టం లేకుండా ఆర్‌యూబీ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వాజుపేయినగర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఆర్‌యూబీ త్వరితగతిన నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే వాజుపేయినగర్, గౌతంనగర్, సఫిల్‌గూడ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీల నిర్మాణం అవసరం ఉందన్నారు. గౌతంనగర్, సఫిల్‌గూడ లెవెల్ క్రాసింగ్‌ల వద్ద గేట్ పడినప్పుడు ప్రత్యామ్నాయ రోడ్లు ఉన్నాయని, వాజుపేయినగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఆ పరిస్థితి లేదన్నారు. మల్కాజిగిరి నుంచి నేరెడ్‌మెట్ వైపు వాజుపేయినగర్ వద్ద రైల్వేగేట్ పడితే గంటల కొద్ది ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. సాంకేతిక నిపుణులు, పలు విభాగాలలోని ఇంజినీరింగ్ నిపుణులతో చర్చించి తుది డ్రాయింగ్ రూపొందించామన్నారు. త్వరలోనే ఆర్‌యూబీ పనులు ప్రారంభమవుతాయని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

క్రైస్తవుల అభ్యున్నతికి కృషి

గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న క్రిస్టియన్ చర్చిల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లో హిల్ చర్చిలో ఆదివారం హార్వెస్ట్ ఫెస్టివల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కార్పొరేటర్ సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. క్రైస్తవుల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తామన్నారు. చర్చి నిర్వాహకులు పాస్టర్ బక్క ఏలియా, రత్నం, సునీల్, ప్రదీప్, మత్తయ్య, కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

నిర్వహణ లేక పట్టించుకోక ..

- నిరుపయోగంగా కుషాయిగూడ చార్జింగ్ స్టేషన్
- ఇష్టానుసారంగా వాహనాల పార్కింగ్


కుషాయిగూడ పారిశ్రామికవాడలో ఈవీ చార్జింగ్ స్టేషన్

కుషాయిగూడ: ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుండటం, వాటిని మరింత ప్రోత్సహించాలన్న సంకల్పంతో జీహెచ్‌ఎంసీ నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్లు సరైన నిర్వహణ లేక చాలాచోట్ల నిరుపయోగంగా మారుతున్నాయి.

నిర్మించని ప్లాట్‌ఫాం..

నిర్వహణ బాధ్యతలు చూస్తున్న టీఎస్ రెడ్‌కో సంస్థ కాంట్రాక్టర్లను నియమించుకుని చార్జింగ్ స్టేషన్లను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో చార్జింగ్ స్టేషన్ల వద్ద కనీస బోర్డులు, వాహనాలు నిలిపేందుకు ప్లాట్‌ఫాం నిర్మాణం కూడ చేపట్టకుండా గాలికి వదిలేయడంతో నిరుపయోగంగా మారుతున్నాయనే ఆరోపణలున్నాయి.

పరిశీలిస్తేనే కనబడుతుంది..

కుషాయిగూడ పాత మార్కెట్ వెనుకభాగంలోని టీఎస్‌ఐఐసీ స్థలంలో జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్ నిరుపయోగంగా మారింది. చుట్టూ చెత్త చెదారం, వాహనాల పార్కింగ్‌తో స్టేషన్ కనిపించకుండా పోయింది. పరిశీలించి చూస్తే కాని ఇక్కడ చార్జింగ్ స్టేషన్ ఉన్న విషయం తెలియని దుస్థితి నెలకొంది.

కొన్నింటికి కనెక్షన్లు ఇవ్వలేదు..

ఒకవేళ వాహనాలు వచ్చినా.. చార్జింగ్ పెట్టుకునేందుకు అవకాశం లేని పరిస్థితులు నెలకొన్నాయి. వీటి నిర్వహణపై టీఎస్ రెడ్ కో- ఆర్డినేటర్ వివేక్‌ను వివరణ కోరగా.. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో దాదాపుగా 13 ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. మూడు స్టేషన్లకు ఇంకా కనెక్షన్లు ఇవ్వలేదని తెలిపారు.

యూనిట్‌కు కేవలం రూ.15..

చార్జింగ్ స్టేషన్‌కు ఎలాంటి నిర్వహణ ఉండదని, ఈవీ వాహనదారులు ఆన్‌లైన్ చూసుకోవడం.. స్టేషన్‌కు వెళ్లి చార్జింగ్ చేసుకోవడమేనన్నారు. చార్జింగ్ స్టేషన్లను ఈవీ వాహనదారులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. బయట రూ.23 యూనిట్ ఉంటే మా స్టేషన్ల వద్ద రూ.15లకే చార్జి చేస్తున్నట్లు వివరించారు. కుషాయిగూడ, టీఎస్‌ఐఐసీ స్థలంలో ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ వద్ద పరిస్థితి తమ దృష్టిలో ఉందని, త్వరలోనే వాహనదారుల సమస్యలను తీర్చి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం..



రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈవీ చార్జింగ్ స్టేషన్లపై వాహనదారులకు కనీసం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఇదే సమయంలో చార్జింగ్ స్టేషన్ల వద్ద వాహనాలు వచ్చి చార్జింగ్ పెట్టుకునేలా సౌకర్యం కల్పించడంపై దృష్టి సారించాలి. కనీస నిర్వహణ లేకుండా అంతా ఆన్‌లైన్‌లోనే అనడం సరికాదు. అందరికీ అవగాహన ఉండదు. నిర్వాహకులు ఇలాంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటూ చార్జింగ్ స్టేషన్లు నిర్వహిస్తే లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే ప్రజాధనం దుర్వినియోగమవుతుంది.

– సంజీవరెడ్డి, కాప్రా కాలనీల కో- ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బోడుప్పల్‌లోని పలు కాలనీల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ దేవేందర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు దేవేందర్‌నగర్, గౌతమినగర్, అంబేడ్కర్‌నగర్, రాజీవ్‌నగర్, జ్యోతినగర్, గణేష్‌నగర్, వీరారెడ్డికాలనీ, ఇందిరానగర్, అన్నపూర్ణకాలనీ, కమలానగర్, కాకతీయ కళానగర్, సీసీఎంబీ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ శివపురి ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శివపురికాలనీ, వెస్ట్ ఆనంద్‌బాగ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

మేడిపల్లి: మేడిపల్లి ఆర్టీసీ కాలనీ ఫీడర్ 33/11 కేవీ చెంగిచెర్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మత్తుల కారణంగా 11కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయత్రం 4 గంటల వరకు గణేష్‌నగర్, బృందావన్‌కాలనీ, హరిప్రియకాలనీ, సుశీలాటౌన్‌షిప్, వీఎస్‌ఎస్‌డీనగర్, మాతా అరవిందకాలనీ, శివశక్తి నగర్, వెంకటాద్రి నగర్, ఆదర్శనగర్, హిమగిరికాలనీ, ఆర్టీసీకాలనీ, నారాయణ ఎన్‌క్లేవ్, డాక్టర్ కాలనీ, ప్రశాంత్‌నగర్, రంగరంగయ్యనగర్‌లలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు మేడిపల్లి ఏఈ హరినద్ సగ్గు ఓ ప్రకటనలో తెలిపారు.

రామంతాపూర్: విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చర్చి కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4.30 గంటల వరకు మార్కండేయ స్వామి దేవాలయం, పారిజాతస్కూల్, ఇందిరానగర్, సత్యనారాయణస్వామి ఆలయం ఏరియా, నెహ్రూనగర్, ఆనంద్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

కాప్రా: విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగిస్తున్న కారణంగా సైనిక్‌పురి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీలకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నేతాజీనగర్, ప్రథమపురి కాలనీ, అశోక్‌మణిపురి కాలనీ, చంద్రపురికాలనీ, శివపురికాలనీ, మంజుఎన్‌క్లేవ్, సిద్ధార్థకాలనీ, అశోక్ ఎన్‌క్లేవ్, కృపాపటేల్ విల్లాస్‌లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా: యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా సైనిక్‌పురి స్పోర్ట్స్ హబ్‌లో పీఏ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడారంగంలో మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటున్నాయన్నారు. గెలిచిన టీమ్‌కు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. గెలుపొందిన టీమ్‌కు రూ.15వేలు, రన్నరప్‌కు రూ. 8వేలు అందిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ఉత్తమ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్లను ఎంపికచేసి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలు బైరి నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పరామర్శ



కుషాయిగూడ: తెలంగాణ ఉద్యమనేత, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డిని ఆదివారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పరామర్శించారు. ఇటీవల మరణించిన ఆయన తల్లి కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, నాయకులు బత్తుల శ్రీకాంత్‌యాదవ్, రాజుగౌడ్, సదానంద్, సత్తిబాబు, వెంకట్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, సునీల్ తదితరులున్నారు.

భక్తశ్రద్ధలతో అయ్యప్ప మహాపడి పూజ

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలోని ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్‌లో ఆదివారం శివసాయి కన్నెస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి.

ఉచిత వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వజ్రేష్‌యాదవ్


కీసరగుట్ట లైఫ్‌లైన్ తులసీ ఆసుపత్రి ఆధ్వర్యంలో..

బోడుప్పల్: ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ తరుచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ కాలనీల సంక్షేమ సంఘాల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు జన్మదినం సందర్భంగా ఆదివారం బోడుప్పల్‌లో నిర్వహించిన రక్తదానం, ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసించే కాలనీల్లో తరుచుగా ఉచితవైద్య శిబిరాలు నిర్వహించి వైద్యసేవలు అందించాలన్నారు. ప్రతిఏటా రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ కింద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు నక్క ప్రభాకర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు బొమ్మక్ కల్యాణ్‌కుమార్, చీరాల నర్సింహ్మా, రాసాల వెంకటేష్‌యాదవ్, నేతలు దానగల్ల యాదగిరి, బొమ్మక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుషాయిగూడ: ఈసీఐఎల్‌లోని లైఫ్‌లైన్ తులసీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం కీసరగుట్టలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత వైద్యసేవలు, సలహాలు అందజేయడంతో పాటు మందులు పంపిణీ చేశారు. సామాజిక భావనతోనే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు ఆసుపత్రి సీఈఓ డాక్టర్ శ్రవణ్‌కుమార్ అన్నారు. ఆసుపత్రి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీఅంబులెన్స్ నిర్వాహకుడు సునీల్‌వర్మ, డాక్టర్ మదన్‌కుమార్, సుష్మ పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య గురువు రోహిణి కందాల శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. జయ గణేశా, గణనాథ, నోటు స్వరం, అన్నమాచార్య కీర్తన, తాండవ నృత్యకారి తదితర అంశాలను తనూజ, లాస్య చేతన, శ్రీలక్ష్మిత, కృతిక, రిధిమా, అవని తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ


భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: కుషాయిగూడ బస్టాండ్ వద్ద నిర్మించ తలపెట్టిన హనుమాన్ భారీ విగ్రహ ఏర్పాటులో భాగంగా ఆదివారం భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి, భజరంగ్‌దళ్ ప్రతినిధులు, రవీందర్‌గౌడ్, పాండాల శివకుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కాసుల సురేందర్‌గౌడ్, చక్రపాణిగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌ముదిరాజ్, సీతారాంరెడ్డి, చల్లా ప్రభాకర్, గణేష్ ముదిరాజ్, ఆనంద్‌గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి కల్యాణమహోత్సవం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో శ్రీవారికల్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు, అర్చకులు తులసీరమణాచార్యులు కల్యాణమహోత్సవాన్ని నిర్వహించారు. లోక కల్యాణార్థం ప్రతినెలా రెండో ఆదివారం స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్నామని ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని అండాల్‌నగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు ప్రారంభించారు. ఆదివారం గద్వాల్ వంశీముదిరాజ్, చందాబాగ్ అధ్యక్షులు దుర్గేష్ జంగయ్య, అండాల్‌నగర్ కాలనీవాసులు సాయికిషోర్, నాగరాజ్‌గౌడ్, రాజేష్, ప్రదీప్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను ఎమ్మెల్యే సహకారంతో పూర్తిచేస్తామని, ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

కార్తీకమాసం ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజల్లో జడిగె రమేష్‌యాదవ్

బోడుప్పల్: కార్తీకమాసం సందర్భంగా బోడుప్పల్‌లోని శ్రీసాయి భవానీనగర్‌కాలనీలో స్ఫటికలింగేశ్వరసహిత సీతారామాంజనేయ దేవాలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులతో ఆలయంలో సందడి నెలకొంది. ఆలయ ధర్మకర్త జడిగె మంజుల రమేష్‌యాదవ్ మాట్లాడుతూ.. కార్తీక మాసం ఎంతో పవిత్రమైందని, భక్తి శ్రద్ధలతో శివకేశవులను కొలిస్తే భక్తుల కోరికలు నెరవేరతాయన్నారు.

కార్తీక వన సమారాధన..

◆ బ్రాహ్మణ భవనంలో ఆదివారం అఖిల బ్రాహ్మణ వికాస సమితి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధనను వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. రుద్రాభిషేకం, తులసీదామోదర కల్యాణం, మద్దికుంట శ్రీకాంత్‌శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనం, పాలూరి సాయి, మటంపల్లి జయంత్ కౌశిక్ గార్లచే సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించారు. వేణుగోపాలాచారి మాట్లాడుతూ.. బ్రాహ్మణ సోదరులందరూ ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణ సంఘానికి ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్పొరేటర్ సుమన్‌నాయక్, మేడ్చల్ నియోజకవర్గ బీ- బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి నందకుమార్ జోషి, ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, సీఆర్. ప్రభ, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు..

రామంతాపూర్: రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఆదివారం ఉప్పల్, రామంతాపూర్, నాచారం, హబ్సిగూడ, మల్లాపూర్, అంబర్‌పేట్ డివిజన్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ.. కోట నరసింహారెడ్డి మాట్లాడుతూ.. సత్యదేవుని ఆలయంలో వ్రతాలు జరిపించుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

ఆర్యవైశ్య సంఘం వనభోజనాలు..

అల్వాల్: అల్వాల్ పట్టణ పరిధిలోని శ్రీసాయి సూర్యనగర్ ఫేస్–2లో నూతనంగా నిర్మిస్తున్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణం వద్ద ఆదివారం ఆర్య వైశ్య సంఘం అల్వాల్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉసిరి, తులసి చెట్లకు పూజలు చేశారు. అనంతరం మహిళలతో అమ్మవారికి కుంకుమార్చన చేసి అనంతరం కార్తీక వనభోజనాలు చేశారు. ఆర్య వైశ్య సంఘం అల్వాల్ కమిటీ సభ్యులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కార్తీక వన సమారాధనలో మేయర్ అజయ్‌యాదవ్


కన్యకా పరమేశ్వరి పూజల్లో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు


సామూహిక వ్రత పూజలో భక్తులు

అరోరాలో ద్వితీయ వార్షిక ముగింపు వేడుకలు



సావనీర్ విడుదల చేస్తున్న అరోరా యాజమాన్యం

మేడిపల్లి: అరోరా యూనివర్సిటీ 2వ ఆవిర్భావ దినోత్సవ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ వేడుకల ముగింపులో పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీలత చేవూరి 2023 విద్యా సంవత్సరం వార్షిక నివేదికను వెల్లడించారు. డాక్టర్ కల్యాణ్ కుప్పచి, సీఈఓ, కో- ఫౌండర్, ఉత్సుక్ కన్సల్టెన్సీ సర్వీసెస్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏఐ, మార్కెట్ల పునర్నిర్మాణం చేస్తుందన్నారు. యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎన్. రమేష్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు ప్రయోజనాలకోసం తీసుకున్న పలు అంశాలను వివరించారు. డాక్టర్ సాహు డీఆర్‌డీఓ (సైంటిస్టు), యూనివర్సిటీ అధ్యక్షుడు అనుదీప్ అరోరా విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ అరుణ్ ప్రకాష్

ఉప్పల్: ఉత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల డిసెంబర్ 13న స్వర్ణోత్సవాలు జరుపుకుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ అరుణ్‌ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్య, ఇంజినీరింగ్, వైద్యం, ఆర్ట్స్ పరిపాలన, క్రీడలు సినిమా, రాజకీయ రంగాలతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ లాంటి రంగాల్లో తమ విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. కళాశాల 50 వసంతాల గౌల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. మాజీ ప్రిన్సిపాల్ జాన్ కల్లరకల్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు


సాక్షి ఎఫెక్ట్..

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో అంతర్గత ప్రధాన రహదారిపై జల మండలి అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పైపు లైన్ పనుల నిమిత్తం రోడ్డును తవ్వి వదిలేశారని, దీంతో ఈ రోడ్డు ద్వారా వెళ్లే వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈనెల 8న సాక్షిలో ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. తవ్వి వదిలేసిన ప్రాంతంలో కొత్తగా రోడ్డు వేశారు.

సమగ్ర సర్వేపై ఆరా

కాప్రా: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ సరోజ ఆదివారం కాప్రా సర్కిల్‌లో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించి, సర్వేపై ఆరా తీశారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, ఏఎంసీ ఆనంద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.